# పదనిష్పాదన కళ (20)

## The joy of coining new words!

తాడేపల్లి లలితాబాలసుబ్రహ్మణ్యం



**భాషాశాస్త్రం:** పదనిష్పాదన కళ (20)

**రచన:** తాడేపల్లి లలితాబాలసుబ్రహ్మణ్యం

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: సెప్టెంబరు 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=3631

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

## దీని ముందుభాగం

౬. ఆంగ్లంలో కొన్ని విశేషణాల్ని *'వంటి/ లాంటి/ పోలిన'* అనే అర్థంలో వాడతారు. ఉదాహరణకి–

*Boyish – Boy లాంటి*

*Circular – Circle లాంటి*

*Bulbous – Bulb లాంటి*

*Bushy – bush లాంటి*

*Cynical – Cynic లాంటి*

*Demon-like – Demon లాంటి*

*Dreamy – Dream లాంటి*

*Elephantine – Elephant లాంటి*

*Fanatical – Fanatic లాంటి*

*Gaseous – Gas లాంటి*

ఈ అర్థాన్ని ద్యోతకం చేయడానికి నామవాచకాన్ని 'ఆదృశ, సదృశ, ప్రాయ, ఆభ, నిభ, సన్నిభ, నిర్విశేష, సమ,

సమాన, తుల్య, కల్ప, ఉపమాన, ఉపమ' అనే అవయవాలతో సమాసిస్తారు. వీటిల్లో 'సదృశ, ప్రాయ' అనేవి ప్రచురతరం. ఉదాహరణకి–

*ఆత్మహత్యాసదృశ = ఆత్మహత్య చేసుకోవడం లాంటి*

*భ్రాతృసదృశ = సోదరుడిలాంటి*

*ఆత్మాదృశ = తనలాంటి*

*మాదృశ = నాలాంటి*

*త్వాదృశ = నీలాంటి*

*అస్మాదృశ = మాలాంటి*

*యుష్మాదృశ = మీలాంటి*

*తాదృశ = అలాంటి*

*స్వప్నప్రాయ = స్వప్నంతో సమానమైన*

*పశుప్రాయ = పశువులతో సమానమైన*

*శర్కరాప్రాయ = పంచదారలాంటి*

*పుత్రికానిర్విశేష = కూతురితో సమానం*

*ద్వీపకల్పం = ద్వీపం లాంటి భూభాగం (Peninsula)*

**౭. ఆంగ్లంలో కొన్ని విశేషణాల్ని 'తగిన' అనే అర్థంలో వాడతారు.** ఉదాహరణకి,

*Acceptable – స్వీకరించదగిన, అంగీకరించదగిన, ఆమోదించదగిన*

*Accessible – అందుకోదగిన, ప్రాపించదగిన*

*Admirable – మెచ్చుకోదగిన, ప్రశంసించదగిన*

*Admissible – అనుమతించదగిన*

*Adorable – ఆరాధించదగిన*

*Air-worthy – వాయుయానానికి (డయనానికి) తగిన (డయనీయం, డయనార్హం, వాయుయానార్హం))*

*Audible – వినదగిన*

*Bailable – పూచీకత్తుకు తగిన*

*Beatable – మించదగిన*

*Flexible – వంగదగిన, వంచదగిన*

*Visible – చూడదగిన*

*Winnable – గెలవదగిన*

**(అ) ఈ అర్థాన్ని ద్యోతకం చేయడానికి క్రియాధాతువుల (verbs) కి 'య, తవ్య/ ఇతవ్య, అనీయ' అనే ప్రత్య యాల్ని ఉపయోగించాలి.** ఉదాహరణకి,

*పరిష్కరించు – పరిష్కార్యం, పరిష్కర్తవ్యం, పరిష్కరణీయం*

*ధరించు – ధార్యం, ధర్తవ్యం, ధరణీయం*

*పరిహరించు (పోగొట్టు, తీసివేయు) – పరిహార్యం*

*వందించు (వందనం చేయు) – వంద్యం, వందితవ్యం, వందనీయం*

*విమర్శించు – విమర్శ్యం, విమృష్టవ్యం, విమర్శనీయం*

*అధిగమించు (మించు) – అధిగమ్యం, అధిగంతవ్యం, అధిగమనీయం*

*ద్వేషించు – ద్వేష్యం, ద్విష్టవ్యం, ద్వేషణీయం*

*క్రయించు (కొను) – క్రేయం, క్రేతవ్యం, క్రయణీయం*

*నిరూపించు – నిరూప్యం, నిరూపితవ్యం, నిరూపణీయం*

*ప్రదర్శించు – ప్రదర్శ్యం, ప్రదర్శితవ్యం, ప్రదర్శనీయం*

*లిఖించు – లేఖ్యం, లిఖితవ్యం, లేఖనీయం*

*గర్హించు – గర్హ్యం, గర్హితవ్యం, గర్హితవ్యం*

విశేష పరిజ్ఞాన నిమిత్తం 13 వ అధ్యాయాన్ని పరికించవలసినది.

**(ఆ) నామవాచకాలకైతే 'అర్హ, యోగ్య, ఆస్పద, ఉచిత, భాజన' అనే సమాసావయవాలతో సమాసిస్తారు**. వీటిల్లో 'ఆస్పద' శబ్దం 'అవకాశమున్నటువంటిది' అనే అర్థంలో కూడా వాడబడుతోంది. ఉదాహరణకి,

*అనుమతికి తగినది = అనుమత్యార్హం*

*ఆమోదానికి తగినది = ఆమోదయోగ్యం*

*సంతలో పెట్టడానికి తగినది = విపణియోగ్యం (Marketable)*

*ఎగతాళికి తగినది = పరిహాసభాజనం*

*జయించదగినది = జయాస్పదం*

*హాస్యానికి తగినది = హాస్యాస్పదం*

*ముద్రపడడానికి అవకాశమున్న వయసు (impressionable age) = ముద్రాస్పద వయసు*

*రోగాలు వచ్చే అవకాశమున్న ప్రదేశం = రోగాస్పద ప్రదేశం*

*యుద్ధం రావడానికి అవకాశమున్న పరిస్థితి = యుద్ధాస్పద పరిస్థితి*

*వాహనాలకు తగిన మార్గం (Motorable road) = వాహనయోగ్యం, వాహనోచిత మార్గం*

**౮. కొన్ని విశేషణాలు 'ఒకేదాన్ని కలిగిన' అనే అర్థంలో వాడబడతాయి. ఈ అర్థాన్ని ద్యోతకం చేయడానికి నామ**

**వాచకానికి ముందు 'స' అనే ఉపసర్గని చేటుస్తారు**. ఉదాహరణకి,

సవయస్కులు = ఒకే వయసు కలవాడు

*సగోత్రులు = ఒకే గోత్రానికి చెందినవారు*

*సధర్మం = ఒకే స్వభావం కలది*

*సమనస్కులు = ఒకే మనస్సు గలవారు (Likeminded)*

*సనాగరులు = ఒకే నగరానికి చెందినవారు*

**౯. కొన్ని విశేషణాలు 'కలిసి ఒక పనిచేసిన/ చేసే' అనే అర్థంలో వాడబడతాయి. ఈ అర్థాన్ని ద్యోతకం చేయడానికి ఒక క్రియాజన్య నామవాచకానికి ముందు 'సహ' అనే ఉపసర్గని చేటుస్తారు**. ఉదాహరణకి,

*కలిసి అధ్యయనం చేసినవాడు = సహాధ్యాయి/ సహాధ్యయనుడు*

*కలిసి ధర్మాన్ని చరించేది = సహధర్మచారిణి*

*కలిసి వెళ్ళిపోవడం = సహగమనం*

*కలిసి చేయడం = సహకారం*

*కలిసి అనుభూతి చెందడం = సహానుభూతి*

*కలిసి బ్రతకడం = సహజీవనం*

**౧౦. కొన్ని విశేషణాలు 'అంతా/వఱకు' అనే అర్థంలో వాడబడతాయి. ఈ అర్థాన్ని ద్యోతకం చేయడానికి నామ వాచకానికి ముందు 'ఆ' అనే ఉపసర్గని చేటుస్తారు.** ఉదాహరణకి,

*ఆజీవితాంతం = జీవితం చివఱి వఱకు, జీవితమంతా*

*ఆదివసం = పగలంతా, పగటివేళ జఋగుతున్నంతవఋకు*

*ఆవర్షం = సంవత్సరమంతా*

*ఆపాలనం = పరిపాలనాకాలం పొడవునా*

**౧౧. ఆంగ్లంలో కొన్ని విశేషణాల్ని క్రియాధాతు జన్యమైన సమాస అవయవాలతో అనువదించాల్సి వస్తుంది.**

ఉదాహరణకు–

*Accident-prone – ప్రమాదాస్పద*

*All-time (high, low etc.) – సార్వకాల, సార్వకాలీన (పతనం, ఉత్థానం మొ॥)*

*Beneficial = లాభాన్నిచ్చే/కలిగించే – లాభదాయక, లాభప్రద*

*Calculated = బాగా లెక్కలు వేసుకొన్న/ వేసుకొనే – సుగణిత*

*Carcinogenic = క్యాన్సర్ ని పుట్టించే/ కలిగించే – రాజవ్రణకారక, రాజవ్రణజనక*

*Carnivorous = మాంసాల్ని తినే – మాంసఖాది*

*Coagulant = గడ్డకట్టించే – సంస్త్యాయక*

*Comatose = అపస్మారకంలో ఉన్న – అపస్మారకస్థ*

*Contagious = అంటుకునే – సంక్రామక*

*Coolant = చల్లబఋచే – శీతకారి, శీతకారక*

*Cooperative = సహకరించే – సహకారి, సహకారక*

*Diurnal = పగటిపూట సంచరించే – దివసచర, దివసంచర, దినచర, దినంచర, దివసీన*

*Drought-ridden – కఋవుపీడిత*

*Effective = ప్రభావాన్ని కలిగించే తత్త్వం గల – ప్రభావశీల, ప్రభావకర, ప్రభావవంత*

*User-friendly – వాడుకరి సఖ/ వాడుకరి-అనుకూల*

*Germicidal = క్రిముల్ని చంపే – క్రిమిసంహారక, క్రిమిహ, క్రిమిఘ్న*

*Grief-stricken* – *విచారగ్రస్త*

*Hallucinogenic* = *భ్రమల్ని కలిగించే – భ్రాంతికారక, భ్రాంతిజనక, భ్రాంతిప్రద, భ్రాంతికర*

*Humorous* = *నవ్వుపుట్టించే – హాస్యకర. హాస్యజనక*

*Labour-intensive* = *కార్మికులు కావాల్సిన – కార్మికాపేక్షం, కార్మిక సాపేక్షం*

*Capital-intensive* = *పెట్టుబడి కావాల్సిన – మూలధనాపేక్షం, మూలధన సాపేక్షం*

*London-bound* – *లండన్ కి వెళుతున్న (లండన్ నగరోన్ముఖ)*

*Painstaking* = *శ్రమ తీసుకోవాల్సిన – శ్రమాపేక్షం, శ్రమసాపేక్షం*

*Successful* = *జయాన్ని ఇచ్చే / ఇచ్చిన – జయప్రద*

*Nocturnal* = *రాత్రిపూట సంచరించే – రాత్రిచర, రాత్రించర, రాత్రీణ*

*Professional* = *నిపుణుడికి తగిన – నిపుణోచితం*

*Unprofessional* = *నిపుణుడికి తగనటువంటి – అనిపుణోచితం, నిపుణానుచితం*

*Water-proof* = *నీరు చొఱబడరాని (నీటినడ్డుకునే) – జలరోధి, జలదుర్గమం*

*Film-buff* = *చలనచిత్రాల్ని ఇష్టపడే – చిత్రప్రేమి, చిత్రప్రేమికుడు, చిత్రప్రియుడు*

*Foodie* = *భోజనాన్ని ఇష్టపడే – భోజనప్రియుడు*

ఈ తెలుగు విశేషణాల్ని పైన కుడివైపున చూపిన విధంగా వేఱువేఱు క్రియాజన్యాలతో చిన్నసమాసాలుగా చేసి అనువదించాల్సి వస్తుంది. అందుకోసం ఈ క్రింద డు, ము, వు, లు లేకుండా ఇచ్చిన సమాస అవయవాల్ని వివిధ సందర్భాలకు సరిపోయేలా సమయస్ఫూర్తితో ఉపయోగించుకోవలసినది. ఇంకా అదనంగా కావాల్సివస్తే 13 వ అధ్యాయంలో చూడొచ్చు.

*(తరువాయి భాగం వచ్చే వారం)*

For Latest Telugu Books - Visit now:

Kinige
.com